# PRTU TS

## ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం
## ఆదిలాబాద్ జిల్లా

ప్రభుత్వ గుర్తింపు జి.ఓ.యం.ఎస్. నెం. 604, విద్య తేది. 20-05-1978
ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ శాశ్వత సభ్యత్వము
G.O.Ms. 303, GAD (Ser. Wel) Dt. 22-06-1994
G.O.Ms. 256, GAD (Ser. Wel) Dt. 31-05-2002 ద్వారా సంఘం పేరు మార్చబడినది.

**2015 జూన్ 28వ తేది ఆదివారం**

**జరుగు PRTU జిల్లా తృతీయ కార్యనిర్వాహక వర్గ సమావేశంలో ప్రవేశ పెడుతున్న**

# ప్రధాన కార్యదర్శి నివేదిక

**తేది. 02-02-2015 నుండి 28-06-2015 వరకు**

**స్థలము**
పద్మశాలి భవన్
కాగజ్‌నగర్
జి॥ ఆదిలాబాద్.

**సమర్పణ**
పర్వతి సత్యనారాయణ
జిల్లా ప్రధాన కార్యదర్శి
ఆదిలాబాద్

Ph : 08732-231065 (Office) 08736-250733 (Resi.)
94402 41128 (Jeevan) 98664 99998, 98484 99998 (Parvathi)
www.parvathiprtu.yolasite.com
www.parvathiprtu.com
e-mail : parvathi.prtu@gmail.com
prtuadilabad@gmail.com

Ptd. by : Best Graphics,Mncl-9618955625

# PRTU TS

Ph : 08732-231065
08736-250733

## ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం

పి.ఆర్.టి.యు.టి.ఎస్. జిల్లా శాఖ ఆదిలాబాద్ - 504 001.

**దారట్ల జీవన్**
అధ్యక్షులు
ఫోన్ : 08732-231065
సెల్ : 94402 41128

**పర్వతి సత్యనారాయణ**
ప్రధాన కార్యదర్శి
ఫోన్ : 08736-250733
సెల్ : 98664 99998

### జిల్లా తృతీయ కార్యనిర్వాహక వర్గ సమావేశము

మిత్రులారా!

ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం, ఆదిలాబాద్ జిల్లా కార్యనిర్వాహకవర్గ సమావేశం తేది. 28-06-2015 ఆదివారం ఉ॥ 10.00గం॥లకు పద్మశాలి భవన్, కాగజ్‌నగర్ నందు జిల్లా అధ్యక్షులు శ్రీ దారట్ల జీవన్ గారి అధ్యక్షతన నిర్వహించబడును.

కావున మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు వారి కార్యవర్గ సభ్యులు, జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సకాలంలో విచ్చేసి సమావేశమును విజయవంతం చేయగలరని కోరుతున్నాను.

**జిల్లా తృతీయ కార్య నిర్వాహకవర్గ సమావేశము**

తేది. 28-06-2015, ఆదివారం

ఉ॥ 10.00 గం॥లకు

స్థలం : **పద్మశాలి భవన్ - కాగజ్‌నగర్**

ఆదిలాబాద్ జిల్లా

సంఘ సేవలో

**పర్వతి సత్యనారాయణ**
ప్రధాన కార్యదర్శి

ముఖ్య అతిథులు

**శ్రీ పేరి వెంకట్ రెడ్డి**, రాష్ట్ర అధ్యక్షులు
**శ్రీ పులి సరోత్తం రెడ్డి**, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
**శ్రీ కె. జనార్ధన్ రెడ్డి**, శాసనమండలి సభ్యులు
**శ్రీ పూల రవీందర్**, శాసనమండలి సభ్యులు
**శ్రీ బి. మోహన్ రెడ్డి**, మాజీ శాసనమండలి సభ్యులు

### ఎజెండా

* **అధ్యక్షుని తొలిపలుకులు**
* ప్రధానకార్యదర్శి నివేదిక- ఆర్థిక నివేదిక - సమర్పణ - చర్చ - ఆమోదము
* ముఖ్య అతిథుల సందేశములు
* అధ్యక్షుని అనుమతితో ఇతరములు

## అధ్యక్షా! మిత్రులారా!!

కలియుగ దైవం శివమల్లన్నకు నిలయమైన కాగజ్‌నగర్ పట్టణంలో జరుగుతున్న జిల్లా కార్యవర్గ సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పేరి వెంకటరెడ్డి గారికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పులి సరోత్తం రెడ్డి గారికి, మాజీ శాసన మండలి సభ్యులు, ఆల్ ఇండియా టీచర్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ శ్రీ బి. మోహన్ రెడ్డి గారికి, ఆదిలాబాద్ జిల్లా పి.ఆర్.టి.యు.టి.ఎస్. రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, జిల్లా కార్యవర్గ సభ్యులకు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు వారి కార్యవర్గ సభ్యులకు, సీనియర్

**కార్యకర్తలకు స్వాగతం – సుస్వాగతం.**

## ముందుమాట:

దేశ భౌగోళిక యవనికపై ఇరవై తొమ్మిదో రాష్ట్రంగా ప్రభవించిన తెలంగాణకు వయస్సు ఒక సంవత్సరము నిండింది. అమర వీరుల ఆత్మ త్యాగాలు, కోట్లాది ప్రజల కన్నీటి కాంక్షలకు ఫలశృతిగా ప్రత్యేక రాష్ట్ర స్వప్నం సాకారమై ఏడాది అయ్యింది. మన రాష్ట్ర ప్రభుత్వం బంగారు తెలంగాణ సాధించే దిశలో గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి నాయకత్వంలో నిరంతరాయంగా కృషి చేస్తుంది. అందులో భాగంగానే మిషన్ కాకతీయ, నూతన పారిశ్రామిక విధానముతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నారు. పేదలకు ఇళ్లు, రుణాలు మొదలగు ప్రాథమిక అవసరాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యతతో పాటు వారి పిల్లలు ఉచిత గుణాత్మక విద్యను పొందడం రాజ్యాంగం ద్వార కల్పించబడిన ప్రాథమిక హక్కు. రాజ్యాంగం ద్వారా సంక్రమించబడిన ఉచిత పాఠశాల విద్యను కల్పించాలంటే ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కూడిన పాఠశాలలను ప్రారంభించి, సరిపోను ఉపాధ్యాయులను నియమించాలి. పాఠశాలలకు మౌళిక సదుపాయములు కల్పించాలి. విద్యార్థులకు ఆకర్షణీయమైన వాతావరణము కల్పించాలి. ప్రస్తుతం పరిస్థితి దీనికి విరుద్ధంగా వుంది. విద్యార్థుల సంఖ్య లేదనే నెపంతో పాఠశాలల హేతుకీకరణ ద్వారా క్రమబద్ధీకరించాలనే నెపంతో 30 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడిని నియమించాలనడం, ఐదు తరగతలకు ఒకే ఉపాధ్యాయుడు ఎలా బోధిస్తారో ప్రభుత్వం, నిబంధనలు రూపొందిస్తున్న అధికారులు ప్రజలకు జవాబు చెప్పవసివుంది. పాఠశాలల పనితీరును, ఎప్పటి కప్పుడు క్రమబద్ధీకరిస్తూ సరిపడు ఉపాధ్యాయులను నియమించి, వసతి సౌకర్యాలను కల్పించాల్సిన ప్రభుత్వం హేతుకీకరణ ప్రక్రియ పేరుతో పాఠశాలలను మూసివేయడం నిర్వహణ బాధ్యతల నుండి తప్పుకోవడమే అవుతుంది. పాఠశాలల మూసివేతను

వ్యతిరేకించాల్సింది ప్రజలు, వారి పక్షాన ఉన్న ప్రజా ప్రతినిధులు. ఉపాధ్యాయులుగా మనం ప్రజలను చైతన్య పరచాల్సి వుంది. మీ ఊరి బడిని కాపాడుకోమని విడమరిచి చెప్పవలసివుంది. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ప్రజా ఉద్యమంగా రూపొందవలసిన తరుణమిది. ఎస్.సి., ఎస్.టి., బి.సి., అణగారిన వర్గాలు, బహుజనులు పేదలు అని ప్రజలను ఆకర్షింపచేయడానికి ప్రయత్నించే పాలకులను మేల్కొల్పవలసిన అవసరము ఆసన్నమైంది. ప్రభుత్వ ప్రైవేటు, కార్పోరేట్ విద్యలు ఉండకూడదు. ప్రభుత్వంచే నిర్వహింపబడి అన్ని వర్గాల పిల్లలు ఒకే చోట విద్యనభ్యసించే కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టవలెనని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేద్దాం.

## కామన్‌స్కూల్ విధానం (ఉమ్మడి పాఠశాల విధానం) :

ఇటీవలి కాలంలో దేశ వ్యాప్తంగా విద్యారంగ మేధావులు, ప్రజానుకూల విద్యావిధానం కావాలనుకునే సంస్థలు, వ్యక్తులు ఉమ్మడి పాఠశాల విధానం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మన రాష్ట్రంలో జస్టిస్ ఓ. చిన్నప్ప రెడ్డి నాయకత్వంలో దాదాపు 25 సం॥ల క్రితం విద్యా పరిరక్షణ కమిటి ఏర్పడి ఇప్పటికి పనిచేస్తుంది. ఈ సంస్థ కూడా ఉమ్మడి పాఠశాల విధానం కావాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుంది. జాతీయ స్థాయిలో ప్రొ॥ అనిల్ సద్గోపాల్ నాయకత్వంలో అఖిలభారత విద్యాహక్కు కమిటి ఏర్పడి 29 రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తూ ఉమ్మడి పాఠశాల విధానం కావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ ఉమ్మడి పాఠశాల విధానం యూరప్‌లో పలు దేశాల్లో, అమెరికాలో అధిక భాగం అమల్లో ఉంది. భారత దేశంలో ఉమ్మడి పాఠశాల విధానం ఉండాలని మొదటి సారిగా కొఠారి కమీషన్ (1964-66) సూచన చేసింది. ఉమ్మడి పాఠశాల విధానం అనగా పాఠశాల స్థాయి వరకు అనగా 12వ తరగతి వరకు ఉచిత విద్యను ప్రభుత్వమే అందించాలి. అన్ని వర్గాల, వర్ణాల పిల్లలకు, ఆర్థిక, సామాజిక, లింగబేధం లేకుండా ఆ పాఠశాలలో ప్రవేశం కల్పించాలి. ఉచిత పాఠశాల విద్యలో అంతర్భాగంగా ఆవాసప్రాంత పాఠశాల పద్ధతి కొనసాగుతుంది. అనగా ఆ పాఠశాల ఆవాస పరిధిలో నివసించేవారు ఆ ఆవాస పరిధిలో గల పాఠశాలలోనే వారి పిల్లలను చేర్పించాలి. దీని వలన అన్ని పాఠశాలలకు ఒకే స్థాయి ఉండడంతో పాటు ఒకే విధంగా పనిచేస్తాయి. ఈ ఉమ్మడి పాఠశాల విధానం వల్ల రాజ్యాంగం ద్వారా ప్రవచించబడ్డ ప్రధాన లక్ష్యమైన "సమానత్వం"నకు పునాది ఏర్పడుతుంది.

ఉమ్మడి పాఠశాల విధానం గురించి కొఠారి కమీషన్ ప్రతిపాదన చేసి దాదాపు 48సంవత్సరాలు గడిచినప్పటికి జాప్యం ఏర్పడడానికి కారణాలు మూడు 1) గత ప్రభుత్వాల నిర్లక్ష్యం 2) ప్రజల్లో చైతన్య కొరవడడం 3) ఉమ్మడి పాఠశాల విధానం ప్రవేశ

పెట్టమని ఉపాధ్యాయులు గాని, ప్రజలు గాని ఉద్యమాలు చేయకపోవడం. ఈ సందర్భంగా ఉమ్మడి పాఠశాల విధానమంటే నాకు తెలిసిన నాలుగు విషయాలలో మీకు కొంత అవగాహన కల్పించడానికి సాహసం చేస్తున్నాను.

అందరికి విద్య, ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య, ప్రమాణాలు గల విద్య అనే నినాదాలు మనకు ఎప్పుడు వినిపిస్తూ ఉంటాయి. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణను మధ్య తరగతి ప్రజలు కోరుకుంటున్నారు. అయితే ఈ విషయం మార్కెట్ డైనమిక్స్‌లో ఆపరేట్ అవుతుంది. అంతకు మించి ముందుకు సాగలేదు. మధ్య తరగతి ప్రజలు (మనతో పాటు) విద్యా వ్యాపారాన్ని నిషేదించమని కోరడం లేదు. విద్య వ్యాపారం ఎలా కొనసాగితేనేమి ఫీజులు నియంత్రించబడాలి. అనేదే ప్రజల కోరిక. మనం కోరుకుంటున్నది కూడా ఇదే. ఇంతకు మించి మనం ఏమి చేయలేము. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి విద్యా సంవత్సరం విద్య వారోత్సవాలు, బడి బాట, డ్రాప్‌అవుట్లను పాఠశాలలో చేర్పించడం అనే కార్యక్రమములలో నిమగ్నమవుతాం. వేతన జీవులం కాబట్టి చెప్పింది చేయాలి తప్పదు మరి. **అందరికి విద్య అంటే డ్రాపవుట్ సమస్యను పరిష్కరించడం. మంచి ప్రమాణాలు గల విద్య అంటే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోను కేంద్రీయ పాఠశాలల స్థాయికి అభివృద్ధి చేయడం. సమాన విద్య అంటే విద్య వ్యాపారాన్ని నిషేధించి కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టడం.** అందుకే కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశ పెట్టడానికి అవసరమైతే ప్రజలతో మమేకమై సామాజిక ఉద్యమానికైనా సిద్ధం కావాలని విజ్ఞప్తి చేయుచున్నాము.

## సంఘ స్వభావం :

పి.ఆర్.టి.యు. ప్రజాస్వామ్య సంఘం. అందులో వృత్తి పరమైన సంఘం. సంఘమనేది సభ్యులు కలిసిమెలిసి ఉండవలెననే సహజ ప్రవృత్తి మూలంగా ఏర్పడింది. సమాన శ్రేయస్సుగల మొత్తం ప్రజల అభిప్రాయ ప్రకటన ఉంటుంది. సభ్యుల చైతన్యం ద్వారా సంఘటితమౌతుంది. కలిసి పనిచేసే సభ్యులు సమానంగా యోచించాలి. పరస్పరం సహకరించుకోవాలి. సంఘం ఏ లక్ష్యసాధనకై అవతరించిందో, విభిన్నమైన ఆ ప్రయోజనాలు నెరవేర్చడం కోసం కృషిచేస్తుంది. సాంఘీక సంబంధాలు, జీవన సూత్రాలవంటివి. సంఘం మన వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి సంపూర్ణ ప్రణాళికకు ప్రతినిధిగా ఉంటుంది. అందుకు గాను సభ్యుల మనోభావాలకు అనుగుణంగా, ఉద్యోగ పరమైన సమస్యల పరిష్కారంలో ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి నిరంతరం కృషిచేస్తుంది. సంఘానికి కూడా సాంఘిక ప్రవర్తనను నియంత్రించే కొన్ని నియమాలు ఉంటాయి. కాని ఆజ్ఞలు కావు. అవి కేవలం ప్రవర్తన నియమాలు

మాత్రమే. సంఘ సభ్యులు వాటిని పాటించవలసినదిగా అర్థింపబడతారు. వారి విధేయతకోసం ఒత్తిడి తెచ్చే ఏ అధికారం సంఘానికి లేదు. ఈ నియమాలను ఉల్లంఘించే వారిని శారీరకంగా సంఘం శిక్షించలేదు. సంఘం తన సభ్యులు దాని నియమాలను పాటించడం, వారి సద్భావనకు ప్రేరణ ప్రభోదం చేస్తుంది. ఎందుకంటే సంపూర్ణ మూర్తిమత్వం, ప్రవర్తనలో విలక్షణత, కార్యస్థానంలో పట్టుదల, నిశిత పరిశీలన, మానవత్వం మూర్తీభవించిన ఉన్నత విద్యలను అభ్యసించి ఉపాధ్యాయులుగా ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తున్న వారు పి.ఆర్.టి.యు.లో సభ్యత్వం స్వీకరిస్తారు. సంఘం నైతిక నియమాలద్వారా సభ్యులకై పనిచేస్తుంది. అందుకే పి.ఆర్.టి.యు. ప్రజాస్వామ్య సంఘం. ప్రజల (సభ్యుల) అవసరాలకు అనుగుణంగా ఉద్యోగ పరమైన సమస్యల సాధనకు సదా కృషిసల్పుతుంది. రాష్ట్ర సంఘం చేస్తున్న నిరంతర కృషిని జిల్లా శాఖ, జిల్లా శాఖ చేస్తున్న అవిరళ కృషిని మండల శాఖ, మండల శాఖ చేపడుతున్న కార్యక్రమాలను సంఘ సభ్యులు విస్తృతంగా ప్రచారం చేయవలసి ఉంటుంది. ఒకరికి మరొకరు, మరొకరికి ఇంకొకరు ఇలా బలమైన అనుబంధం ద్వారా సంధానం అవుతూ ముందుకు సాగవలసి ఉంటుంది. సభ్యుల సంఖ్య ఎక్కువైనప్పుడు భిన్నాభిప్రాయలను చోటుచేసుకోవడం సహజం. భిన్నాభిప్రాయాలను గౌరవిస్తూనే సంఘ నియమాలకు లోబడి అభిప్రాయాలను స్వీకరించాలి లేదా సున్నితంగా తిరస్కరించవచ్చు. నిబద్ధతతో పనిచేసే సంఘ ప్రతినిధికి సంఘ శ్రేయస్సుకు సంబంధించిన నిర్ణయాలు ప్రజాస్వామ్యయుతంగా తీసుకునే హక్కు ఉంటుంది. స్వేచ్ఛ విచ్చలవిడితనంగా మారకూడదు. సభ్యుడిపై ప్రతినిధి పట్టు సాధించి నిరంతరం సవ్యదిశలో బలమైన సంఘ నిర్మాణంకై నిరంతర కృషిని కొనసాగించాలి.

## సంఘ నిర్మాణం :

సంఘ నిర్మాణం ఒక నిరంతర ప్రక్రియ. ఏ ఒక్కరి కృషితోనే సాధ్యమయ్యే పనికాదు. కాలపరిమితితో కూడుకున్నది అసలే కాదు. సంఘ పటిష్టనిర్మాణానికి అందులోని సభ్యుల సమిష్టి కృషే ప్రధానం. సంఘం పటిష్టంగా ఉండాలంటే సంఘంలోని సభ్యులకు ఉండాల్సిన ప్రధాన లక్షణం సంఘం పట్ల విధేయత, గౌరవం. తమకు నీడనిచ్చిన సంఘాన్ని, అందులోని సభ్యులను ప్రేమించలేని వ్యక్తి ఎట్టి పరిస్థితోల్లోను అక్కడ సమర్థవంతంగా పనిచేయలేడు. సత్ఫలితాలను సాధించలేడు. సంఘంపై పూర్తిగా కృతజ్ఞతాభావం ఉండాలి. అవిధేయతకు ఎట్టి పరిస్థితుల్లోను అవకాశం ఇవ్వకూడదు. సంఘం దృఢంగా ఉండాలంటే సభ్యులు మానసికంగా, శారీరకంగా శక్తివంతులై ఉండాలి. శ్రమను దాచుకునే వైఖరిని, బాధ్యతలనుండి తప్పించుకునే మనస్తత్వాన్ని విడనాడాలి. ఇలాంటివి తాత్కాలికంగా సంఘానికి నష్టం చేయడంతో పాటు శాశ్వతంగా

వ్యక్తిని పతనమొందిస్తాయి. ముఖ్యంగా సంఘ సభ్యులపై, సహచరులపై నిందారోపణలు చేయడం, చాటుగా చెడుగా మాట్లాడుకోవడం తగదు. నలుగురితో కలిసి పనిచేస్తున్నప్పుడు ఎదుటి వారిలోని దోషాలను గోరంతను కొండంతలు చేసి చూడడం మానుకోవాలి. ప్రతిదాన్ని మనసులోకి తీసుకోకుండా మన్నించడం, మరచిపోవడం అలవాటు చేసుకుంటే మనకు, సహచరులకు మధ్య దీర్ఘకాల విబేధాలు ఉండవు.

సంఘంలో మనం పనిచేస్తున్నప్పుడు సామూహిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని లక్ష్యాన్ని నిర్ధేశించుకోవాలి. మన లక్ష్యం సంఘంపై, సంఘ సభ్యులపై సానుకూల ప్రభావాన్ని చూపాలి. సంకుచిత స్వభావంతో స్వలాభానికే పరిమితమైన లక్ష్యం సంఘ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుంది.

సంఘ నిర్మాణంలో, నిర్వహణలో సంకల్ప శక్తులను సమీకరించుకోవడం, సమన్వయ పరచుకోవడం అత్యంత ప్రధానం. సభ్యులకు ఎన్ని సంకల్ప శక్తులున్నా వారి మధ్య సమన్వయం లేకపోతే అవన్నీ వృధా అవుతాయి. పరస్పరం అవగాహనతో, సమన్వయ ధోరణితో కలిసి పనిచేసినప్పుడు మాత్రమే సంఘ కీర్తి ఇనుమడిస్తుంది. అయితే నేడు చాలా చోట్ల సంఘ సభ్యులు సంకల్ప శక్తి సమృద్ధిగా కలిగి ఉన్నప్పటికి సమూహంలోకి వచ్చేసరికి సమన్వయం కొరవడుతుంది. సంఘ నిర్మాణం దాని పనితీరు అందులోని బలగంపై ఆధారపడి ఉంటుంది. సమూహంలో పనిచేసే చోట నాయకుడైన వ్యక్తి సభ్యులు సంఘ స్ఫూర్తిని కోల్పోకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. సంఘానికి సభ్యులు, సభ్యులు సంఘానికి అన్నట్లు అవినాభావ సంబంధం కొనసాగేలా మసలుకోవాలి.

ఏ సంఘంలోనైనా పని విభజన అన్నది చాలా ముఖ్యమైన విషయం. ఎవరికి తోచినది వారు చేయడం కాకుండా, సామరస్యపూర్వక ధోరణితో ఒకరికొకరు చేయూతగా ఉండాలి. సంఘ సభ్యులకు ఉండవలసిన మరో లక్షణం చేసే పనిలో అభినివేశం, ఉత్సాహం. ఉత్సాహవంతులే సంఘానికి బలం. ఉదాసీనంగా పనిచేసే వ్యక్తులు సంఘానికి నష్టంచేసినవారౌతారు. ప్రతి సభ్యుడు ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకోవాలి. లక్ష్య సాధనకు సరైన రీతిలో సమాజహితానికి లోబడి నిరంతరం కృషిచేయాలి. లక్ష్యంపై ఉన్న శ్రద్ధ లక్ష్య సాధనపై లేనప్పుడు అది దీర్ఘకాలిక ఫలితాలనివ్వదు. సంఘం నాలుగు కాలాలపాటు పటిష్టంగా నడవాలంటే ఇలా గమ్యం, గమనంపై సరిసమానమైన శ్రద్ధ కలిగి ఉండాలి. ఏదో లక్ష్యాన్ని చేరుకోవాలనే తాపత్రయంతో అడ్డదారులు త్రొక్కే ప్రయత్నం చేయడం ప్రమాదకరం. అలాంటి చర్యలతో తాత్కాలికంగా ప్రయోజనాన్ని పొందిన కాలక్రమంలో అటు సంస్థకు, ఇటు వ్యక్తులకు నష్టం వాటిల్లుతుంది. ఫలితంపై ఉన్న ఆసక్తి

పనిపై లేకపోతే సంఘ నిర్మాణం ఆశించిన స్థాయిలో సాగదు. సంఘ నిర్వాహకులు, నాయకులు విధిగా నిష్పాక్షికంగా నడుచుకోవాలి. పక్షపాత వైఖరి సంఘస్ఫూర్తిని దెబ్బతీస్తుంది. సంఘాన్ని ముందుకు నడిపే వారిలో పారదర్శకత లేకపోతే వెనుక నడిచేవారు సంఘాన్ని తమదిగా భావించలేరు.

నిర్వహించే కర్తవ్యం, పనిపట్ల పూజ్యభావం లేకపోతే దానికి సంపూర్ణంగా న్యాయం చేయలేం. తృణీకార భావంతో, మొక్కుబడిగా బాధ్యతలను నిర్వహించడం వల్ల ఫలితం కూడా అదే స్థాయిలో ఉంటుంది. అందుకే సంఘంపై గౌరవం, పనిపై ఆరాధనా భావం ఉన్నవాళ్ళే ఘనమైన ఫలితాలకు కారకులు కాగలరు. మన పరిధిలో మనం నిర్వర్తించే ఏపనైనా పరోక్షంగా మన సంఘ సంక్షేమానికి దోహదపడేదిగా ఉండాలి. అప్పుడే మనం సంఘ సభ్యుడిగా సంపూర్ణ పౌరసత్వ విధిని నిర్వర్తించిన వాళ్ళం అవుతాం.

## సంఘ సభ్యత్వం :

ఉపాధ్యాయులను సంఘ సభ్యుడిగా నమోదుచేసేముందు మన సంఘ లక్ష్యాలను, ఆశయాలను విడమర్చి చెప్పాలి. మనది ప్రజాస్వామ్య లక్షణాలను కలిగిన ఉపాధ్యాయ వృత్తి పరమైన సంఘం. మన సంఘం ఎలాంటి రాజకీయాలకు, రాజకీయయిజాలకు లోబడి పనిచేయదు. ఉపాధ్యాయులకు ఉన్న హక్కులు పరిరక్షణ, లేని వాటిని అవసరమును గుర్తించి ఉపాధ్యాయులకు ఉపయుక్తంగా ఉండే రీతిలో, సంఘ సభ్యుల సంక్షేమానికి పి.ఆర్.టి.యు. కృషిచేస్తుంది. మన సంఘ చిహ్నంలో హక్కులు – విధులు అనే వృత్తి బాధ్యతాయుతమైన నానుడిని పొందుపర్చుకున్నాం. హక్కులు అంటే సర్వీసు పరమైన సౌకర్యాలను మెరుగుపర్చుకోవడం, సమాజంలో ఉపాధ్యాయ వృత్తి యొక్క కీర్తి ప్రతిష్టలు పెంచేలా కృషిచేయడం, ఆర్థిక పరిపుష్టి కొరకు ప్రభుత్వంతో సంప్రదింపులు జరపడం. విధులు అంటే బోధనతో పాటు రాష్ట్ర ప్రభుత్వంచే అప్పగించబడిన బాధ్యతలను నిర్వర్తించడం, భారత రాజ్యాంగం ద్వారా ఆపాదింపబడ్డ ఉచిత విద్య అనే విద్యార్థి హక్కును గౌరవించడం. క్యాడర్ సంఘాలు ఉపాధ్యాయ ఉద్యమానికి కీడే తప్ప మేలు చేకూర్చలేవు. అనుబంధ సంఘాలు, భావజాలము, యిజాలకు లోబడిన సంఘాలు హక్కుల సాధన ముసుగులో రాజకీయ ప్రయోజనాలను ఆశిస్తూ, ఉపాధ్యాయులను మభ్యపెట్టి సంఘ సభ్యత్వం స్వీకరించే సంఘాలు లేకపోలేదు. వీటన్నింటిని ఉపాధ్యాయులకు వివరంగా చెప్పాలి. మన సంఘం ఆవిర్భవించిన నాటి నుండి పోరాడి సాధించిన సౌకర్యాలను, ప్రస్తుతం చేస్తున్న కృషిని ఉపాధ్యాయుల హృదయాల్లో శాశ్వతంగా నాటుకుపోయేటట్లు విడమర్చి చెప్పాలి. మండలస్థాయిలో మీమీ

స్థాయిలో ఉన్న సమస్యలను త్వరిత గతిన పరిష్కరించి, ఉపాధ్యాయులకు అండగా ఉండే సంఘం పి.ఆర్.టి.యు. మాత్రమేననే ధృడమైన విశ్వాసాన్ని ఉపాధ్యాయుల్లో కల్పించాలి. మాటలతో ఎక్కువ రోజులు గడపలేము. కార్యదక్షత, ఆత్మవిశ్వాసం, సమస్యలపై అవగాహన కలిగిఉండి చెప్పిన ప్రతి మాటను ఆచరణలో అమలయ్యేటట్లు చూడాలి. మనిషి తన చేతి రుమాలును ఖరీదు చేసేముందు దాని పరిమాణం, రంగు, రూపం, ధర అన్నింటిని సరిచూసుకొని కొనాలా! వద్దా? అని నిర్ణయించుకుంటారు. అలాంటప్పుడు తన వృత్తి గౌరవాన్ని నిలబెడుతూ, అవసరమైన సర్వీసు సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగలిగిన చారిత్రక నేపథ్యం కలిగి ప్రస్తుతం కూడా సమస్యల పరిష్కారం దిశలో రాకెట్ వేగంతో దూసుకెళ్తున్న పి.ఆర్.టి.యు.లో సభ్యత్వం అనివార్యం, వాంచనీయమని ప్రతి ఉపాధ్యాయునిలో సభ్యత్వం స్వీకరించవలెననే దృఢ సంకల్పం, ప్రగాఢ విశ్వాసం కలిగే రీతిలో మనం వాస్తవ ప్రచారం కొనసాగిస్తూ పి.ఆర్.టి.యు.లో సంఘ సభ్యులుగా ఉపాధ్యాయులను నమోదుచేయించాలి. నిర్ణీత సమయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తిచేసి, జిల్లా, రాష్ట్ర వాటాలను చెల్లించి, మండల శాఖ ఎన్నికలు నిర్వహించుకోవాలి.

## రాష్ట్రసంఘం :

రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు పి.ఆర్.టి.యు ప్రాతినిధ్యం చేస్తుంది. ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు పాఠశాలల పరిపుష్టిపై కూడ దృష్టి సారిస్తుంది. ప్రభుత్వం అవలంబిస్తున్న ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను పసికడుతూ ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి ప్రాతినిధ్యం ద్వారా ప్రభుత్వానికి పి.ఆర్.టి.యు. తెలియజేస్తుంది. అవసరమైతే ఏ పోరాటానికైన సిద్ధమని సంసిద్ధతను వ్యక్తీకరించేందుకు మహాధర్నా నిర్వహించి ప్రభుత్వానికి పి.ఆర్.టి.యు. తన శక్తిని ప్రదర్శించింది. ప్రభుత్వం బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను విడుదల చేయడం పి.ఆర్.టి.యు. ప్రాతినిధ్య ఫలితమే. విడుదలైన హేతుకీకరణ, బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన లోపాలను సవరింపజేయడానికి ప్రభుత్వానికి నివేదించింది. సానుకూల ఫలితాలు సాధించే వరకు పి.ఆర్.టి.యు. రాష్ట్ర సంఘం తన నిరంతర ప్రాతినిధ్యం కొనసాగిస్తుంది. అవసరమైతే సమర శంఖం పూరించడానికి కూడ వెనుకాడదని, అందులకు ఆదిలాబాద్ జిల్లా రాష్ట్ర సంఘానికి అన్ని విధాలా ఎల్లవేళలా సహకరించడానికి సంసిద్ధతను వ్యక్తం చేస్తుంది.

## తెలంగాణ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం (పాఠశాల విద్యాశాఖ) జి.ఓ.ఎం.ఎస్.నెం. 12, తేది. 16.06.2015 ద్వారా జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల బదిలీ నిబంధనలను విడుదల చేసింది. అందులోని ముఖ్యాంశాలు.

- బదిలీలన్నీ కౌన్సిలింగ్ విధానంలోనే నిర్వహించబడతాయి.
- పాఠశాల విద్యాడైరెక్టరు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం బదిలీల ప్రక్రియ నిర్వహించబడుతుంది.
- కౌన్సిలింగ్ కమిటీ ఆమోదం మేరకు సంబంధిత నియామకపు అధికారి బదిలీ ఉత్తర్వులు జారీ చేస్తారు.
- 2015 జులై 1 నాటికి 2 సం॥ నిండిన హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బదిలీకి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.
- 2015 జులై 1 నాటికి ఒకే స్టేషన్‌లో 5 సం॥ సర్వీసు పూర్తి చేసుకున్న ప్రధానోపాధ్యాయులు, 8 సం॥ సర్వీసు పూర్తి చేసిన ఉపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీ చేయబడతారు.
- రిటైర్మెంటుకు 2 సం॥లోపు సర్వీసు కలిగిన వారికి తప్పనిసరి బదిలీ నుండి మినహాయింపు ఉంటుంది.
- బాలికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న 50సం॥లోపు వయస్సుగల పురుష ఉపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీ చేయబడతారు.
- గత మార్చిలో నిర్వహించిన ఎస్ఎస్‌సి పరీక్షా ఫలితాలలో 25% కంటే గ్గిన పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు 3 లేదా 4వ కేటగిరి పాఠశాలలకు కౌన్సిలింగ్‌కు ముందుగానే బదిలీ చేయబడతారు.
- సబ్జెక్టు ఉపాధ్యాయులు లేక ఫలితాలు తగ్గితే, ప్రధానోపాధ్యాయునికి మినహాయింపు ఇస్తారు.
- బాలికోన్నత పాఠశాలలో పనిచేయడానికి మహిళా ఉపాధ్యాయులు లభ్యం కాని సందర్భంలో 50సం॥ పైబడిన పురుష ఉపాధ్యాయులకు బదిలీకి అవకాశం కల్పిస్తారు.
- హేతుబద్ధీకరణ ద్వారా పాఠశాలలో అదనంగా గుర్తించబడిన ఉపాధ్యాయులు తప్పనిసరి బదిలీకి దరఖాస్తు చేసుకుని కౌన్సిలింగులో పాల్గొనవలసి ఉంటుంది.
- ఎన్‌సిసి అధికారులుగా ఉన్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిర్ణీత సర్వీసు (5 సం॥, 8సం॥) ఒక పాఠశాలలో పూర్తి అయితే మరొక ఎన్‌సిసి పాఠశాలకే బదిలీ చేయాలి.

▶ బదిలీలు ప్రస్తుత యాజమాన్యంలో ఏజన్సీ నుండి ఏజన్సీకి, మైదాన ప్రాంతం నుండి మైదాన ప్రాంతానికే చేయాలి.

**బదిలీకి అర్హతా పాయింట్లు**

▶ 4వ కేటగిరి పాఠశాలలకు (12 శాతం ఇంటి అద్దె పొందుతూ రోడ్డు సౌకర్యం లేనిఅన్ని గ్రామాలు) ప్రతి 1 సం॥ సర్వీసుకు 5 పాయింట్లు. ప్రతి 1 నెల సర్వీసుకు 0.416 పాయింట్లు.

▶ 3వ కేటగిరి పాఠశాలలకు (12 శాతం ఇంటి అద్దె పొందుతూ రోడ్డు సౌకర్యం ఉన్న అన్ని గ్రామాలు) ప్రతి 1 సం॥ సర్వీసుకు 3 పాయింట్లు. ప్రతి నెల సర్వీసుకు 0.25 పాయింట్లు.

▶ 2వ కేటగిరి పాఠశాలలు (14.5 శాతం ఇంటి అద్దె పొందే పట్టణాలు, శివారు గ్రామాలు) ప్రతి 1 సం॥ సర్వీసుకు 2 పాయింట్లు. ప్రతి 1 నెల సర్వీసుకు 0.16 పాయింట్లు.

▶ 1వ కేటగిరి పాఠశాలలు (20% ఆపైన హెచ్‌ఆర్‌ఎ పొందే పట్టణాలు, శివారు గ్రామాలు) ప్రతి 1 సం॥ సర్వీసుకు 1 పాయింటు. ప్రతి 1 నెల సర్వీసుకు 0.083 పాయింట్లు. పనిచేస్తున్న పాఠశాలల కేటగిరిని బట్టి ఉపాధ్యాయుల సర్వీసుకు అనుగుణంగా పై పాయింట్లు కేటాయిస్తారు.

▶ 4వ కేటగిరి పాఠశాలల్ని జిల్లా కలెక్టర్ ప్రకటిస్తారు.

▶ ఉపాధ్యాయుల మొత్తం సర్వీసుకు ప్రతి ఒక నెల సర్వీసుకు 0.041 పాయింట్ల చొప్పున కేటాయిస్తారు.

**అదనపు పాయింట్లు**

రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆన్‌డ్యూటీ సౌకర్యం కల్పించబడిన ఉపాధ్యాయ సంఘాల (పిఆర్‌టియుటిఎస్, టిఎస్‌యుటిఎఫ్, ఎస్‌టియుటిఎస్, టిఆర్‌టిఎఫ్) రాష్ట్ర, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు, అవివాహిత మహిళలకు 10 పాయింట్లు కేటాయిస్తారు.

▶ భార్యా భర్తలిరువురిలో ఒకరు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులైతే 10 పాయింట్లు ప్రధానోపాధ్యాయులకు 5 సం॥లకు ఒకసారి, ఇతర ఉపాధ్యాయులకు 8 సం॥లకు ఒకసారి వినియోగించుకొనే అవకాశం ఉంటుంది.

▶ రేషనలైజేషన్ ద్వారా బదిలీ అయ్యే ఉపాధ్యాయులకు 10 అదనపు పాయింట్లు ఇస్తారు. 8సం॥ సర్వీసు పూర్తయిన ఉపాధ్యాయులకు 10 అదనపు పాయింట్లు ఇవ్వరు.

▶ 2013 మే లో బదిలీ అయి రిలీవ్ కాకుండా ఉండిపోయిన ఉపాధ్యాయులు కోరుకున్న స్థానం రేషనలైజేషన్‌లో తరలిపోతే వారి బదిలీ రద్దుపరిచి, అదనంగా 5 పాయింట్లు కేటాయించి ప్రస్తుత బదిలీకి అవకాశం కల్పిస్తారు.

▸ జాతీయ అవార్డు పొందిన వారికి 15, రాష్ట్ర అవార్డు పొందిన వారికి 10 పాయింట్లు ఇవ్వబడుతాయి.

▸ ఎస్ఎస్‌సిలో 100% ఫలితాలకు 2.5, 95% పైబడిన వారికి 2.90 నుండి 94శాతం వరకు 1 పాయింట్లు.

▸ ఎస్ఎస్ఎ, ఆర్ఎంఎస్ఎ రిసోర్స్ పర్సన్స్‌కు

రాష్ట్ర స్థాయి– 5, జిల్లాస్థాయి– 4, మండల స్థాయి– 2పాయింట్లు.

## ప్రాధాన్యతా కేటగిరీలు

70% పైబడిన వికలాంగులు, వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, దీర్ఘరోగ పీడితులు, మానసిక వైకల్యం, బ్లడ్ క్యాన్సర్, జువైనల్ డయాబిటీస్‌తో బాధపడే పిల్లల తల్లిదండ్రులకు, ప్రాధాన్యతా క్రమంలో కౌన్సిలింగ్‌లో ముందుగా బదిలీకి అవకాశం కల్పిస్తారు. ఈ ప్రాధాన్యతా బదిలీలు ప్రధానోపాధ్యాయులకు 5 సం॥లకు ఒకసారి, ఉపాధ్యాయులకు 8 సం॥లకు ఒకసారి మాత్రమే అవకాశం కల్పిస్తారు.

ప్రాధాన్యతా కేటగిరీలు

▸ పాఠశాలల కేటగిరీలు, ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయుల జాబితాలు ముందుగానే ప్రకటిస్తారు. అభ్యంతరాలు స్వీకరించి తుది జాబితాలు ప్రకటిస్తారు.

బదిలీ దరఖాస్తులన్నీ ఆన్‌లైన్‌లోనే స్వీకరిస్తారు.

## కౌన్సిలింగ్ నిర్వహణ కొరకు కమిటీలు

▸ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల బదిలీల కొరకు జోనల్ స్థాయిలో డిఎస్ఇ కార్యాలయం నుండి నియమించబడిన ఒక సీనియర్ అధికారి చైర్మన్‌గా, ఆర్‌జెడి మెంబర్ కన్వీనర్‌గా, సంబంధిత డిఇఓ సభ్యునిగా కమిటీ ఉంటుంది.

▸ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల బదిలీల కొరకు జిల్లా పరిషత్ చైర్మన్ చైర్మన్‌గా, జిల్లా కలెక్టర్ ఉపాధ్యక్షునిగా, జాయింట్ కలెక్టరు, జెడ్‌పిసిఇఓ సభ్యులుగా ఆర్‌జెడి లేదా ఆయనచే నియమింపబడిన వారు మెంబర్ కన్వీనర్‌గా ఏర్పడిన కమిటీ బదిలీలు నిర్వహిస్తుంది.

▸ బదిలీ అయిన వెంటనే ఉపాధ్యాయులకు వ్యక్తిగతంగా ఉత్తర్వులు అందజేయాలి.

▸ బదిలీ అయిన ఉపాధ్యాయులు వెంటనే రిలీవై కొత్త పాఠశాలలో మరుసటి రోజే చేరిపోవాలి.

▸ బదిలీలపై అభ్యంతరాలు, ఫిర్యాదులను అప్పీలేట్ అధికారికి 10/15 రోజులలోగా పంపుకోవచ్చు. వారు రికార్డులు పరిశీలించి తగిన ఉత్తర్వులు ఇస్తారు.

## పంచాయితీరాజ్ ఉపాధ్యాయ మాస పత్రిక :

రాష్ట్ర సంఘం చేపట్టే కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వంతో చేస్తున్న ప్రాతినిధ్యాలు, ప్రభుత్వం నుండి ఎప్పటి కప్పుడు వెలువరిస్తున్న జీవోలు, ఉత్తర్వులు, వాటిపై విశ్లేషణలను వెలువరిస్తూ ప్రతీ ఉపాధ్యాయుడికి అవగాహన కల్పించడానికి మన రాష్ట్ర సంఘం తెలంగాణ పంచాయితీ రాజ్ ఉపాధ్యాయ పేరుతో అధికార మాసపత్రికను వెలువరిస్తుంది. ప్రతీ కార్యకర్త మాస పత్రిక జీవిత చందా దారుడిగా ఉండాలి. మండలంలోని ప్రతీ ఉపాధ్యాయుడిని జీవిత చందాదారులుగా చేర్పించాలి. సమస్యలపై అవగాహన కలిగిఉన్న సభ్యులు బలమైన సంఘ నిర్మాణమునకు తోడ్పడగలరు. కావున చేరడం, చేర్పించడమే కాక పత్రికలో ప్రతీ మాసం ప్రచురితమయ్యే అంశాలను అధ్యయనం చేయించాలి. తెలియని అంశాలను వివిధ స్థాయిలలో ఏర్పర్చే కార్యవర్గ సమావేశాలలో చర్చించాలి. మాస పత్రిక రూపకల్పనలో, నిర్వహణకు రాష్ట్ర సంఘానికి సూచనలు సలహాలు అందజేసి సహకరించాలి. పంచాయితీ రాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక జీవిత చందా రూ॥ 1000/- మండల/జిల్లా/రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఒక ప్రత్యేక ఉద్యమంగా కార్యక్రమాన్ని రూపొందించి ఉపాధ్యాయ మాస పత్రిక జీవిత చందాదారులుగా చేర్పించుటకు కృషిచేయవల్సిందిగా విజ్ఞప్తి చేయుచున్నాము.

## పర్యటనలు :

మండలశాఖ ఆహ్వానం మేరకు ఆయా మండలాలు నిర్వహించే కార్యక్రమాలకు, సమావేశాలకు హాజరగుచున్నాం. రాష్ట్ర సంఘం నిర్వహించే సమావేశాలకు హాజరగుచున్నాము.

## ప్రాతినిధ్యాలు :

జిల్లాలోని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమునకు జిల్లా శాఖ పక్షాన అహర్నిషలు కృషిచేయడం జరుగుచున్నది. మండల/జిల్లా/రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ద్వారా కాని, నేరుగా ఉపాధ్యాయుల ద్వారా కాని సమాచారం అందగానే సంబంధిత అధికారులతో ప్రాతినిధ్యం చేసి సత్వర పరిష్కారమునకు కృషిచేయడం జరుగుచున్నది. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న రియంబర్స్‌మెంట్ బిల్లులు మంజూరి అగుటకు కృషిచేస్తున్నాం. సాధారణ భవిష్యనిధి అప్పులు / పార్ట్ ఫైనల్ ఉపసంహారణలు ఎప్పటికప్పుడు మంజూరి చేయించడం జరుగుచున్నది. ఉపాధ్యాయుల సర్వీసు క్రమబద్ధీకరణ త్వరితగతిన పూర్తిచేయుటకు కృషిచేయుచున్నాం. ఇంకా ఏమైనా

సమస్యలు ఉన్నట్లయితే జిల్లా శాఖ దృష్టికి తీసుకవచ్చినట్లయితే వెంటనే పరిష్కారమునకు కృషిచేయగలం.

## జనరల్ ఫండ్:

సంఘ నియమావళిలో సూచించినట్లు ప్రతి సంవత్సరము జనరల్ ఫండ్ ఉపాధ్యాయుల నుండి సేకరించాలనే నిర్ణయంలో భాగంగా మే 30న జరిగిన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశంలో నిర్ణయించినట్లుగా ప్రతి జిల్లా నుండి రూ॥2 లక్షలకు తగ్గకుండా రాష్ట్రశాఖకు చెల్లించాలని కోరారు. రూ॥ 500, రూ॥ 1000 విలువలతో ముద్రించిన జనరల్ ఫండ్ పుస్తకాలు మండల శాఖలకు అందజేస్తున్నాం. సంఘ నియమావళిలో తెలిపినట్లు వసూలు చేసిన మొత్తంలో మండల శాఖ 50%, మినహాయించుకొని, జిల్లాశాఖకు 50% (25% జిల్లా +25% రాష్ట్ర వాటా) చెల్లిస్తూ కౌంటర్ స్లిప్పులు అందజేయాలి. మండల శాఖలు కౌంటర్ స్లిప్పులు, వసూలైన మొత్తంలో 50% వాటా జిల్లా శాఖకు అందజేయాలి. ఒకవేళ కౌంటర్ స్లిప్పులు అందజేయని పక్షంలో జిల్లా శాఖ నుండి తీసుకున్న రసీదు పుస్తకముల అన్నింటికి డబ్బులు చెల్లించాలి.

## మండల శాఖల ఎన్నికలు :

2015 సంవత్సరమునకు సంబంధించిన సభ్యత్వం పూర్తి చేసుకొని జిల్లాలోని అన్ని మండల, పట్టణ శాఖల ఎన్నికలు నిర్వహించుకోవలసి ఉంది. ఆదిలాబాద్ జిల్లా ఐకమత్యానికి మారుపేరు. ఏకగ్రీవానికి ప్రతి రూపం గత మూడు పర్యాయాల నుండి (52) మండల శాఖలు, (5) పట్టణ శాఖలతో జిల్లా శాఖ ఎన్నికలు కూడా ఏకగ్రీవంగా జరుపుకోవడం మన ఐక్యతకు గీటురాయి. గతం నుండి నేటి వరకు సహకరిస్తూన్న మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులకు, సీనియర్ కార్యకర్తలకు, ఉపాధ్యాయలకు ముకుళిత హస్తములతో నమస్కరిస్తూ రాబోయే పర్యాయం కూడ మీ ఆధరాభిమానాలను మాపై ప్రదర్శించి, జిల్లాలోని అన్ని మండల, పట్టణ శాఖల ఎన్నికలతో పాటు జిల్లా సంఘ ఎన్నికలలో మీ జీవన్-పర్వతి నాయకత్వాన్ని బలపరుస్తూ, ఏకగ్రీవ ఎన్నికకు సహకరిస్తారని మీ అందరిని అభ్యర్థిస్తూ, ఆదిలాబాద్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలబెట్టడానికి సహకరిస్తారని ఆకాంక్షిస్తూ కార్యకర్తలతో ఎలాంటి అభిప్రాయ బేధాలు లేని జిల్లాగా ఉంచడానికి ప్రధాన భూమికను పోషిస్తున్న పెద్దలు, మాజీ శాసన మండలి సభ్యులు శ్రీ బి. మోహన్ రెడ్డి గారికి, ముఖ్యంగా సమస్యల పరిష్కారంతో పాటు ఎప్పటికప్పుడు మమ్మందరిని సమన్వయం చేస్తూ జిల్లా సంఘానికి సహకరిస్తున్న రాష్ట్ర సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ పి. వెంకట్ రెడ్డి, శ్రీ పి. సరోత్తం రెడ్డి గారలకు

కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## ప్రత్యేక కృతజ్ఞతలు

పి.ఆర్.టి.యు. సంఘానికి ఎల్లవేళలా సహకరిస్తున్న గౌ॥ మంత్రి వర్యులు శ్రీ జోగురామన్నగారికి,సంఘంపట్ల అభిమానం కనబరుస్తూ సహాయ, సహకారాలు అందిస్తున్న గౌ॥ మంత్రివర్యులు శ్రీఅల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిగారికి, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి గౌ॥ శ్రీ నల్లాల ఓదేలు గారికి, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి వల్లకొండ శోభారాణి గారికి, గౌ॥ పార్లమెంటు సభ్యులు శ్రీ గెడం నగేష్ – ఆదిలాబాద్ గారికి, మరియు శ్రీ బాల్కసుమన్– పెద్దపల్లి గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు.

పి.ఆర్.టి.యు. సంఘ సభ్యులను తమ సోదరసమానులుగా ఆదరిస్తూ అభిమానంతో సహకరిస్తున్న గౌ॥ శాసన సభ్యులు శ్రీ కోనేరు కోనప్ప –సిర్పూర్ (టి), శ్రీ దుర్గం చిన్నయ్య –బెల్లంపల్లి, శ్రీ నడిపెల్లి దివాకర్ రావు – మంచిర్యాల,శ్రీమతి కోవలక్ష్మి – ఆసిఫాబాద్, శ్రీమతి రేఖాశ్యాం నాయక్ – ఖానాపూర్, శ్రీ రాథోడ్ బాపూ రావ్ – బోథ్ మరియు శ్రీ జి. విఠల్ రెడ్డి – ముథోల్ గార్లకు కృతజ్ఞతలు.

సమస్యల పరిష్కారంకోసం సహకరిస్తూ, సంఘాన్ని నడిపించడంలో సలహాలు, సూచనలు అందచేస్తూ ముందుకు నడిపిస్తున్న రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ పి. వెంకట రెడ్డి గారికి, రాష్ట్ర సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ పి. సరోత్తమ్ రెడ్డి గారికి, సమస్యల పరిష్కారంలో మనోస్థైర్యం అందజేస్తున్న పెద్దలు శాసనమండలి సభ్యులు శ్రీ కె. జనార్ధన్ రెడ్డి గారికి, శ్రీ పూల రవీందర్ గారికి, ఏ.ఐ.టి.ఓ. ఛైర్మన్ శ్రీ బి. మోహన్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

పి.ఆర్.టి.యు. సంఘ ప్రాతినిధ్యాలకు ఎప్పటికప్పుడు సానుకూలంగా స్పందిస్తూ, ఆదర్శ పాలనకు ప్రతి రూపమైన మన గౌ॥ జిల్లా కలెక్టర్ డా॥ జగన్మోహన్ – ఆదిలాబాద్ గారికి మరియు వారి సిబ్బందికి, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ తరుణ్‌జోషి – ఆదిలాబాద్ గారికి మరియు వారి సిబ్బందికి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ జితేందర్ రెడ్డి గారికి వారి సిబ్బందికి, జిల్లా విద్యాధికారి శ్రీ కె. సత్యనారాయణ రెడ్డి గారికి వారి సిబ్బందికి, జిల్లా ఖజానా ఉపసంచాలకులు వారి సిబ్బందికి, ఉపాధ్యాయుల వైద్య బిల్లుల మంజూరీకి సహకరిస్తున్న రిమ్స్ డైరెక్టర్ గారికి వారి సిబ్బందికి, పి.ఆర్.టి.యు. సంఘ ప్రతినిధులు అవసర నిమిత్తం సంప్రదించినప్పుడు సాదరంగా సహకరిస్తున్న ఆసిఫాబాద్ సబ్ కలెక్టర్ గారికి, ఏ.ఎస్.పి.లకు, అన్ని డివిజన్ల ఆర్.డి.ఓ.లకు, డి.ఎస్.పి.లకు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పి.ఆర్.టి.యు.

ప్రాతినిధ్యాలకు స్పందించి సహకరిస్తున్న సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి గారికి వారి సిబ్బందికి, జిల్లాలోని మండల పరిషత్ అధ్యక్షులకు, జిల్లా ప్రాదేశిక సభ్యులకు, తహసిల్దార్‌లకు, మండల అభివృద్ధి అధికారులకు, మండల శాఖలకు సహకరిస్తున్న మండల విద్యాధికారులకు,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు హృదయపూర్వక కృతజ్ఞతలు.

## కృతజ్ఞతలు

ఆదిలాబాద్ జిల్లాలో పి.ఆర్.టి.యు.ను అగ్రగామిగా ఉంచుటకు అహర్నిషలు కృషిచేస్తూ తోడ్పాటునందిస్తున్న జిల్లా అధ్యక్షులు శ్రీ దారట్ల జీవన్ గారికి, జిల్లా సంఘ నిర్వహణలో ప్రత్యక్షంగా సహకరిస్తూ సంఘ పటిష్టతకు అవిశ్రాంతంగా కృషిచేస్తున్న మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు, వారి కార్యవర్గ సభ్యులకు, జిల్లా , రాష్ట్ర సంఘ బాధ్యులకు, సీనియర్ కార్యకర్తలకు ఉపాధ్యాయులకు, సంఘ హితోభిలాషులకు మన:పూర్వక కృతజ్ఞతలు.

జిల్లా శాఖ కోరగానే కార్యనిర్వాహకవర్గ సమావేశ నిర్వహణకు ఆతిథ్యం కల్పించి సహకరించిన కాగజ్‌నగర్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ మామిడాల తిరుపతయ్య మరియు శ్రీ కొయ్యడ శ్రీనివాస్ మరియు మండల కార్యవర్గ సభ్యులకు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీజి. బిక్షపతి, శ్రీ పి. రాజేశ్వర్ రావు, శ్రీ ఏ. శ్రీనివాస రావు, శ్రీ కటుకం మధూకర్, జిల్లా బాధ్యులు శ్రీ సుభాష్ గౌడ్, శ్రీ ఏ. చంద్రశేఖర్, శ్రీ పి. రవీందర్, శ్రీ సాంభశివ్, శ్రీ బి. రాంచందర్ రావు గార్లకు...

పి.ఆర్.టి.యు. సంఘం కోరగానే సహృదయంతో అంగీకరించి అతిథులకు భోజన వసతి కల్పించిన డా॥ నాచగిరి (జనరల్ సర్జన్), సహకరించిన డా॥ ఆర్. విద్యాసాగర్ (పిల్లల వైద్య నిపుణులు) మరియు స్వచ్ఛంద సంస్థ సేవా నిర్వాహకులు శ్రీ గజ్జెల లక్ష్మణ్ గార్లకు హృదయ పూర్వక ధన్యవాదములు.

## ముగింపు:

జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శిగా జిల్లా శాఖ చేపట్టిన కార్యక్రమాలను, ప్రాతినిధ్యాలను నివేదిక రూపంలో మీ ముందుంచుచున్నాను. సంఘ పురోభివృద్ధికి నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు అందజేసి భవిష్యత్ ప్రణాళికకు బంగారు బాట వేయగలరని ఆశిస్తూ.. ఆకాంక్షిస్తూ..

సదా సంఘసేవలో

**పర్వతి సత్యనారాయణ**

జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి

# PROGRESSIVE RECOGNISED TEACHERS' UNION (T.S.)

## District Branch : Adilabad

## Income and Expenditure Statement

## From 02.02.2015 to 28.06.2015

| Sl. No. | INCOME | Amount | Sl. No. | EXPENDITURE | Amount |
|---|---|---|---|---|---|
| 1 | Opening Balance | 19,310.00 | 1 | Printing & Postage | 2,530-00 |
| 2 | Building Rent | 64,960.00 | 2 | Stationery, DTP &Xerox | 1,781-00 |
| 3 | Advance from Ramesh | 82,000.00 | 3 | General Secretary Report | 11,200-00 |
| 4 | General Secretary Report (Ads) | 11,200-00 | 4 | Electricity Bill | 8,864-00 |
| | | | 5 | Phone Bill PRTU Bhavan | 4,850-00 |
| | | | 6 | President (Cell Phone) | 6,200-00 |
| | | | 7 | General Secretary (Cell Phone) | 7,900-00 |
| | | | 8 | Salary to Kishan(05months) | 40,000-00 |
| | | | 9 | News Paper Bill | 3,200-00 |
| | | | 10 | Building Maintenance | 12,811-00 |
| | | | 11 | TA & DA(Pre. & Gen.Sec) | 25,469-00 |
| | | | 12 | Salary to Computer Operator(3Months) | 7,500-00 |
| | | | 13 | TV, Computer, Cooler Repair & Purchase of New Cooler | 13,600-00 |
| | | | 14 | Others | 6,992-00 |
| | | | 15 | Closing Balance | 24,573-00 |
| | **TOTAL** | 1,77,470.00 | | **TOTAL** | 1,77,470.00 |

Daratla Jeevan
President

Parvathi Satyanarayana
General Secretary

To Receive Free SMS from PRTU-Adilabad. TYPE IN YOUR MOBILE

- START send to 9248948837
- FOLLOW PRTUADILABAD send to 9248948837
- @FOLLOW PARVATHIPRTU send to 51115